క్లుప్తంగా

ఆర్థికసాయం



తరిగొప్పుల: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన గాగిళ్లపురం నరసమ్మ(85) అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. కాగా బాధిత కుటుంబసభ్యులను బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బైరగోని రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి వంగ బీమయ్య, నాయకులు ఎండబట్ల వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

వంగాలపల్లిలో..

చిల్పూరు: మండలంలోని వంగాలపల్లికి చెందిన మట్యాడ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ అరూరి ప్రణీతప్రదీప్ పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. దయాకర్, దావీదు, అరూరి సుధాకర్, రవిచందర్, సునీల్, దేవయ్య, ఆదాం, ప్రకాష్, రవి, మహేష్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ

జఫర్‌గఢ్: బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ గురువారం నిర్వహించారు. కాగా, ర్యాలీని పార్టీ జిల్లా నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, కుల్లా మోహన్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. అన్నెపు అశోక్, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, మొగిలిపాక నర్సింగం, ఎండీ నజీర్, వరుణ్ ఉన్నారు.

కడియం గెలుపొందాలని పూజలు

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో గురువారం గడిమైసమ్మ, దుర్గామాత ఆలయం వద్ద బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవాలని పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు దొరగొల్ల యాదగిరి, కాసర్ల లక్ష్మయ్య, గన్నోజు మధు, నూనె ఉప్పలయ్య, మల్కాపురం కుమార్, పండుగ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పారుపల్లి పోచయ్య మృతి చెందడంతో సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ బాధిత కుటుంబానికి చేయూతనందించారు. ఈ మేరకు గురువారం బాధిత కుటుంబీలను పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. నాయకులు ఉప్పరి సత్తయ్య, రఘుపతి, యాదగిరి, చెవిటి శ్రీనివాస్, శ్రీకాంత్, సోమయ్య, రాములు, పర్శరాములు, మాతయ్య, శివయ్య, రాజు, ఐలయ్య తదితరులు ఉన్నారు.

ఇటుకాలపల్లిలో..

మండలంలోని ఇటుకాలపల్లిలో కొలుగూరి రామచంద్రయ్య మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి గ్రామ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. యూత్ సభ్యులు నరేష్, భాస్కర్, నవీన్, శ్రీకాంత్, ఎల్లయ్య, యాదయ్య, బాలయ్య, మల్లేష్, అర్జున్ ఉన్నారు.

పెద్దతండాలో..

జనగామ రూరల్: మండలంలోని మరిగడిలోని పెద్ద తండా(ఎం)కు చెందిన గుగులోత్ మహేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, గురువారం నాయకుడు ఎడ్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

లింగాలఘణపురం: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ఆ పార్టీలో చేరుతున్నట్లు మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ తెలిపారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మబ్బు హేమలత, ఎర్రబోయిన సత్తయ్య, కోఆప్షన్ సభ్యులు మబ్బు సత్యనారాయణ, పుట్ట అరుణ, పీఏసీఎస్ డైరెక్టర్లు తిప్పారపు గణేష్, ప్రైవేట్ లెక్చరర్ తిప్పారపు శ్రీనివాసుతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ

చిల్పూరు: కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి మారపాక రమేష్ కుమారుడు రోహన్ పుట్టిన రోజు సందర్భంగా కరుణాపురంలోని అనాథ ఆశ్రమంలో గురువారం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేసి మాట్లాడారు.

రోడ్డుపైనే సీతాఫలాల అమ్మకాలు

- ట్రాఫిక్‌కు అంతరాయం

జనగామ: వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి జనగామ మండలం పెంబర్తి బైపాస్ సమీపంలో రోడ్డుపైనే సీతాఫల్ వ్యాపారం చేస్తున్నారు. సగం జాతీయ రహదారిని సీతాఫలాల మార్కెట్, కొనుగోలుదారుల వాహనాలతో ఆక్రమించేస్తున్నారు. హైవేపై వాహనాలు నిలుపరాదనే నిబంధనలు ఉన్నా... ఇక్కడ మాత్ర ం నిమిషాల పాటు నడిరోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. ఇటీవల క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఓ ఆర్టీసీ బస్సు డివైడర్లపై గ్రీనరీకి నీటిన అందిస్తున్న వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టిన సంగతి తెలిసిందే. ఇక్కడ కూడా వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పితే, సీతాఫల కాయలు అమ్మకాలు ఏమోకాని.. అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఎన్‌హెచ్ అధికారులు సీతాఫలాల అమ్మకాలు, రోడ్డుపై ట్రాఫిక్‌జామ్ తదితర అంశాలపై ఫోకస్ సారించాలని మిగతా వాహన చోదకులు అంటున్నారు.



పెంబర్తి బైపాస్‌వద్ద రోడ్డుపై సీతాఫలాల మార్కెట్, అడ్డంగా ఆగిన వాహనాలు

అందుబాటులో లేని ఎస్‌బీఐ సేవలు



మూసి ఉన్న ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం

తరిగొప్పుల: మండల పరిధిలోని ఖాతాదారులకు ఎస్‌బీఐ సేవలు అందని ద్రాక్షలా మారాయి. ఖాతాదారులకు సత్వర సేవలు అందించేందుకు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ వినియోగదారులకు సేవా కేంద్రానికి ప్రతీ రోజు తాళం వేసి ఉండడంతో ఖాతాదారులు నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారు. కేంద్రం నిర్వాహకుడి నిర్లక్ష్యంతో మండల వ్యాప్తంగా ఉన్న ఖాతాదారులు నగదు జమ, ఉపసంహరణకు ఇతర మార్గాలను ఎంచుకోవడం తప్పడం లేదు. నగదు ఉపసంహరణకు ఏఈపీఎస్ ద్వారా ప్రైవేట్ ఇంటర్‌నెట్ కేంద్రాల్లో కమీషన్ ఇచ్చి మరీ డబ్బులు విత్ డ్రా చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఎస్‌బీఐ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు.

అభ్యర్థుల ముమ్మర ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి ఆశీర్వదించి గెలిపించాలని వేడుకున్నారు. గురువారం పాలకుర్తి నియోజక వర్గంలో బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు నామినేషన్ వేసిన అనంతరం స్థానిక శివాజీ చౌక్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. బీజేపీని ఆదరించాలన్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర పలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తండావాసులతో ప్రత్యేకంగా రచ్చబండ కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనగామ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ పాల్గొని మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా



జనగామలో మాట్లాడుతున్న కొమ్మూరి, కాంగ్రెస్‌లో చేరిన వైఎస్సార్‌టీపీ నాయకులు



కొమ్మూరి నామినేషన్‌కు తరలివచ్చిన పార్టీ శ్రేణులు, భారీ ర్యాలీ

- బీఆర్‌ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే
- జనగామ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్ వన్ చేస్తా
- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి

జనగామ: స్థానికుడైన తనను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే జనగామ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో కొమ్మూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తన నామినేషన్ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా స్వచ్ఛందంగా తరలి వచ్చారన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తనకే ఉందని తెలిపారు. జనగామలో స్థానికేతరులకు అవకాశం ఇవ్వొద్దన్నారు. ఎన్నికల్లో ప్రతీఒక్కరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జనగామను రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు పని చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గడిచిన ఎనిమిదేళ్లుగా ఎమ్మెల్సీ నిధుల నుంచి ఈ ప్రాంతానికి రూపాయి ఇవ్వలేదన్నారు. జనగామపై ప్రేమ ఉంటే నిధులు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రాంత రైతులు, ప్రజలు, యువత పడుతున్న కష్టాలను నిత్యం కళ్లారా చూస్తున్నానని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బాధలు తొలిగి పోతాయన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ మాయమాటలు తప్ప, ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టిన బీఆర్‌ఎస్.. ప్రజల మద్దతు పొందలేక పోయిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు.



నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన కొమ్మూరి కుటుంబ సభ్యులు



నామినేషన్‌కు వెళ్లే ముందు సర్వమత ప్రార్థనలు చేస్తున్న కొమ్మూరి

వైఎస్సార్‌టీపీ నుంచి చేరికలు..

జనగామ జిల్లాలోని వైఎస్సార్‌టీపీ నాయకులు వెంకట్‌రెడ్డి, బొడ్డు ప్రవీణ్, శ్రీధర్, మంజుల తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, నాయకులు వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, జిల్లెల సిద్ధారెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, ఉడుత రవి యాదవ్, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, చారబుడ్ల రాందయాకర్‌రెడ్డి, ఆకుల సతీష్, రజని, ఎండీ అన్వర్, ఆలేటి సిద్దిరాములు, జమాల్‌షరీఫ్, ఖాదర్, గౌస్, అజహరొద్దీన్, బనుక శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరికి మద్దతుగా మహిళా నేతల ప్రచారం

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మద్దతుగా పట్టణంలోని 25వ వార్డులో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొమ్మూరి కూతురు సాయి ప్రియాంకరెడ్డి, కోడలు దివ్య తదితరులు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, కౌన్సిలర్ వంగాల కల్యాణి, కాముని జయ, సుజాత, మునిబేగం ఉన్నారు.

దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా పలువురు నాయకులు పూజలు చేసి బయలుదేరారు. నల్లగోని బాలకిషన్‌గౌడ్, వేణువందన, బాలమణి, విద్యానాథ్, ఆంజనేయులు, రమేష్, మహాత్మాచారి ఉన్నారు.

కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు



చేర్యాల మండలంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రచారంలో భాగంగా ఓ అవ్వను ఓటు అడుగుతున్న పల్లా

- 24 గంటలు కావాలా.. 3 గంటలు కావాలో ఆలోచించండి
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముస్త్యాల, కడవేర్గు, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, నాగపూరి, కాశగుడిసెలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ కావాలో, 3 గంటలు చాలు అన్న కాంగ్రెస్ కావాలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ అంటే అగ్రాసు కాదు, ఆచరణ అని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం రూ. 60 కోట్ల నిధులు తెచ్చానని.. అందులో రూ.10 కోట్లు చేర్యాల పట్టణం, రూ. 25 కోట్లు జనగామ పట్టణానికి, మిగిలిన రూ. 25 కోట్లు అన్ని మండలాల్లోని గ్రామాల అభివృద్ధికి కేటాయించి అభివృద్ధి చేస్తానన్నారు. కమ్యూనిటీ హాళ్లు, ఓపెన్ జిమ్, గ్రంథాలయాలు, తదితర నిర్మాణాల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి లోకల్, నాన్ లోకల్ అని విమర్శించడం మాని అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ విసిరారు. తనని గెలిపిస్తే ఎన్నికల అనంతరం నెల రోజుల్లోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తూ జీఓ తెస్తానన్నారు. ఈప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులను ఈనెల 18న చేర్యాలలో జరిగే బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చేత మంజూరు చేయించుకుందామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక జీవన విధానాలు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోతే ఐదేళ్ల గోస పడాల్సి వస్తుందన్నారు. తెలంగాణ తెచ్చిన, పెన్షన్ పెంచిన, 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతుబీమా ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు.



పల్లాకు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



పార్టీ కార్యాలయం ప్రారంభించి మాట్లాడుతున్న నీలిమ

బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ ఎంపీటీసీలు

మండల పరిధిలోని ఆకునూరు-1 ఎంపీటీసీ సభ్యుడు సుంకరి శ్రీధర్, ముస్త్యాల ఎంపీటీసీ ఎండీ ఖమర్ సుల్తానా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండీ.అత్తార్ అహ్మద్ గురువారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తోళ్ల బాలరాజు, సర్పంచ్‌లు స్వప్న, కృష్ణవేణి, సంతోషి, స్వప్న, ఎంపీటీసీ యాదగిరి, నాయకులు శ్రీనివాస్, కృష్ణ, నర్సయ్య పంతులు, గురువయ్య, విజయ్, చందు, పర్వతాలు, సదానందం, నారాయణ, కరుణాకర్, గిరిధర్, రాజేష్ పాల్గొన్నారు.

పల్లా గెలుపు జనగామ దశ, దిశను నిర్దేశిస్తుంది

జనగామ: బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఈ ప్రాంత దశ, దిశను నిర్దేశిస్తుందని ఆయన సతీమని నీలిమ అన్నారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో గురువారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. వార్డుల్లో మహిళలు ఆమెకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఆయా వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునలింగయ్య, నాయకులు, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, బండ యాదగిరిరెడ్డి, బండ పద్మ, పేర్ని స్వరూప, లక్ష్మీశ్రీశైలం, ప్రేమలతారెడ్డి, శ్రీనివాస్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

ఇంటింటా ప్రచారం

జనగామ రూరల్: జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: శాసన సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి ఓటు వేస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

దివ్యాంగురాలికి ఆర్థిక భరోసా



కిరాణం షాపును ప్రారంభిస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగురాలికి చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆర్థిక భరోసా కల్పించారు. మండలంలోని పల్లగుట్టకు చెందిన దివ్యాంగురాలు దారరాణి పింఛన్ డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తోంది. ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీధర్‌రావు సొంత డబ్బులు రూ.లక్షతో కిరాణంజనరల్ స్టోర్ ఏర్పాటు చేయించి గురువారం ప్రారంభించారు. నాయకులు బత్తిని శ్రీను, చిర్ర నాగరాజు, కుంచాల సంపత్‌రాజు, చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి , బొట్టు చేరాలు, సుధాకర్, జయప్రకాష్, జీడి ఆనందం, గుర్రం యాదగిరి, అశోక్‌పాల్, జీడి జాన్ ఉన్నారు.

డప్పులు పంపిణీ

60 మంది డప్పు కళాకారులకు చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు రూ.1.40 లక్షల విలువైన డప్పులు, డోళ్లు, దోతులు, కండువాలు పంపిణీ చేశారు. పల్లగుట్టలోని ఆయన నివాసంలో పల్లగుట్ట, కృష్ణాజీగూడెం గ్రామాలకు చెందిన డప్పు కళాకారులకు తన సొంతం నిధులతో అందజేశారు. ఎంపీటీసీలు సాదం నర్సింహులు, జీడి ఝాన్సి, సాదం వెంకటయ్య, సాదం భీమయ్య, జీడి ఆనందం, చేరాలు, సంపత్‌రాజు, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

కాలుష్య రహిత దీపావళిని నిర్వహిద్దాం..



ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

విద్యారణ్యపురి: కాలుష్య రహిత దీపావళిని నిర్వహిద్దామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. ఈమేరకు కాలుష్య రహిత దీపావళిపై అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబ్ద కాలుష్యంతో కూడిన దీపావళి కాకుండా సంప్రదాయ పద్ధతిలో దీపాలు వెలిగించి ఆరోగ్యవంతమైన దీపావళిని ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అనంత్, బాధ్యులు వేణుగోపాల్, సత్యనారాయణ, సురేందర్, శేఖర్‌గౌడ్, నర్సయ్య, భిక్షపతి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సుధీర్‌కుమార్, లక్ష్మయ్య, గాంధీ, అలీ, చంద్రమౌళి ఉనారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి




సంస్మరణ సభలో మాట్లాడుతున్న నర్సింహారావు

విద్యారణ్యపురి: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు డిమాండ్‌చేశారు. విప్లవ విద్యార్థి అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హనుమకొండలోని అశోక్ సెంటర్‌లో విప్లవ విద్యార్థి అమరుల సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో విద్యారంగం పూర్తిగా సంక్షోభంలోనికి నెట్టివేయబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కామన్ విద్యావిధానం అందించడంలో పాలక వర్గాలు విఫలమయ్యాయని విమర్శించారు. శాస్త్రీయ విద్యావిధానం, సమాజంలో సమానత్వం స్థాపన కోసం పోరాడిన విప్లవ విద్యార్థి అమరులు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, శంకర్ లాంటి వారి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అలువాల నరేష్, జిల్లా నాయకులు వినయ్, ప్రశాంత్‌రాజ్, అరవింద్, శ్రీను, జస్వంత్, సుశీల్, హేమంత్, రాజేష్, రాజు, మీనాక్షి, అనూష, శ్రీవాణి, వాసతి, మమత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ప్రైవేట్ కాంటాలు

- కొనుగోలు చేయని నిర్వాహకులు
- వాతావరణంతో భయపడుతున్న అన్నదాతలు

బచ్చన్నపేట: అన్నదాతలు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు విక్రయించకూడదని రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఎక్కడా ధాన్యం కొనుగోలు చేయడం లేదు. దీనికి తోడు గత నాలుగు రోజులుగా మబ్బులు వస్తూ అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తుండడంతో భయాందోళనకు గురైన రైతులు తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కేంద్రాలను ఏర్పాటు చేసిన గ్రామాలకు కనీసం గన్నీ బ్యాగులను కూడా పంపించలేదు. దీంతో తీసుకొచ్చిన ధాన్యంను కేంద్రాల్లోనే ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్నారు. ఎన్నికల సమయం కావడంతో రైతులకు సమాధానం చెప్పే వ్యక్తులు కూడా లేకపోవడంతో ధాన్యంను విక్రయిస్తే డబ్బులు ఎప్పుడు వస్తాయో అన్న సందేహంతో కూడా విక్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. ఇప్పటి వరకు దాదాపు 50 శాతం వరికోతలు అయిపోయి ధాన్యంను కుప్పలు పోశారు. ఇటీవల మబ్బులు వస్తుండడంతో వర్షాలు కురిస్తే వరి కోతలకు ఇబ్బంది అవుతుందని మరీ ఎగబడి కోతలను రైతులు కోయిస్తున్నారు. ధాన్యంను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తే క్వింటాల్‌కు కనీసం రూ.100 చొప్పున నష్టపోతున్నారు. సంబంధిత నిర్వాహణ అధికారులు రైతులకు కనీసం భరోసా ఇస్తూ అవగాహన కూడా కల్పించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



బసిరెడ్డిపల్లిలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ప్రైవేటు కాంటాలు